సత్కారం



తిరుపతి ఎడ్యుకేషన్/తిరుపతి : తుడా తంబువానిగుంట నగరపాలక పాఠశాల ఆవరణలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. స్కూల్ కమిటీ చైర్మన్ కదిరి రాజేంద్ర ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులు, వర్కర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం సుజాత, రఘునాథ్, కొత్తపల్లి మునిరత్న, శంకరయ్య పాల్గొన్నారు.



సన్మానం



తిరుపతి అర్బన్ : ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నేతృత్వంలో మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మహిళా కండక్టర్లను సన్మానించారు. ఈయూ నేతలు మురగమ్మ, ఆవుల ప్రభాకర్‌యాదవ్, సత్యనారాయణ, గురున్నాథం, సతీష్ నాయుడు,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కలెక్టరేట్‌లో ఏపీ జేఏసీ అమరావతి తిరుపతి జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ భారతి, సూపరింటెండెంట్ శిరీషా పాల్గొన్నారు.

క్లుప్తంగా

రఘునాథరెడ్డికి నివాళి



అంజలి ఘటిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

పాకాల : మండలంలోని ఉప్పరపల్లి పంచాయతీ మల్లెలచెరువుకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత కోమాల రఘునాథరెడ్డి(97) శుక్రవారం కన్నుమూశారు. సమాచారం అందుకున్న తుడా మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెంటనే ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నేతలు మునిరత్నంరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, మధు, చంద్రశేఖర్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, వినాయక పాల్గొన్నారు.

చీర్ల కిరణ్‌కు సత్కారం



కిరణ్‌ను సన్మానిస్తున్న నేతలు

తిరుపతి కల్చరల్ : టీటీడీ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేత చీర్ల కిరణ్ జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా సత్కరించారు. పేదలకు అన్నదానం చేశారు. నేతలు వంకీపురం పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆడిటర్ నాగభూషణం మృతి



నాగభూషణం (ఫైల్)

తిరుపతి కల్చరల్ : ఆడిటర్ ఎస్.నాగభూషణం శుక్రవారం ఉదయం 11 గంటలకు కన్నుమూశారు. శనివారం ఉదయం 11 గంటలకు హరిశ్చంద్ర శ్మశాన వాటికలో నాగభూషణం భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబీకులు వెల్లడించారు.

ప్రొఫెసర్‌కు అమెరికా ఆహ్వానం



దేవప్రసాద్ రాజు

తిరుపతి సిటీ : ఎస్వీయూ ఫిజిక్స్ ప్రొఫెసర్ బి.దేవ ప్రసాదరాజుకు అమెరికా నుంచి ఆహ్వానం అందింది. ఈ మేరకు బోస్టన్‌లో నవంబర్ 3వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొననున్నారు.

వనిత..భవిత

- అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు
- ఆర్థిక సాధికారతే లక్ష్యంగా అడుగులు
- ఆధునిక సమాజంలో ఆత్మవిశ్వాసానికి ప్రతీకలు
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

తల్లిగా.. సోదరిగా.. ఇల్లాలుగా.. విద్యార్థినిగా.. ఉద్యోగినిగా.. వ్యాపారవేత్తగా.. అన్ని రంగాల్లో అతివలు అద్భుతంగా రాణిస్తున్నారు. ఆధునిక ప్రపంచంలో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్నారు. చేపట్టిన బాధ్యతలను చిత్తశుద్ధితో సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. పోటీ ప్రపంచంతో పురుషులకు దీటుగా సత్తా చాటుతున్నారు. ఈక్రమంలోనే సమాజ భవితకు దిశానిర్దేశం చేసేలా వనితలు ఆత్మవిశ్వాసంతో దూసుకెళుతున్నారు. ఉన్నతంగా చదువుకుంటూ ఆర్థిక సాధికారతే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. అత్యున్నత శిఖరాలను అధిరోహించేలా ముందుకు సాగుతున్నారు. ఈ మేరకు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థినులు ప్రత్యేకంగా 'సాక్షి'తో తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

– తిరుపతి సిటీ



మార్పు వస్తోంది

మహిళలను చిన్నచూపు చూసే వారిలో కూడా క్రమేణా మార్పు వస్తోంది. అతివల సత్తా ఏంటో ప్రపంచానికి ఇప్పటికే అర్థమైంది. నిజానికి పురుషుల కంటే ఆడవారికే ఏకాగ్రత, సహనం, పట్టుదల ఎక్కువ. అందుకే చదువుల్లో కూడా విద్యార్థినులే అద్భుతంగా సత్తా చాటుతున్నారు. ప్రతి ఒక్కరూ మహిళలకు మద్దతు పలకాలి. ఉన్నతంగా ఎదిగే దిశగా ప్రోత్సహించాలి. ఈ క్రమంలోనే స్త్రీలను వేధించేవారిని కఠినంగా శిక్షించాలి.

– పూజిత, ప్రణీత, మనీషా, విద్యార్థినులు, ఎస్వీ వెటర్నరీ వర్సిటీ



మేటిగా రాణిస్తున్నారు

పురుషాధిక్య రంగాల్లో సైతం మహిళలు మేటిగా రాణిస్తున్నారు. అలాంటి అతివల స్ఫూర్తితో సమాజానికి దిశానిర్దేశం చేసే స్థాయికి ఎదిగేందుకు కృషి చేస్తున్నాం. ఉన్నతంగా చదువుకుని కుటుంబంతోపాటు దేశానికి కూడా ఉపయోగపడేలా లక్ష్యాలను ఎంచుకున్నాం. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మరింతగా ప్రతిభకు మెరుగులు దిద్దుకుంటూ ఉన్నత భవితను సాధించేందుకు అడుగులు వేస్తున్నాం. ఈ క్రమంలోనే సమాజంలో సైతం మహిళలను చిన్నచూపు చూడకుండా ప్రతి ఒక్కరూ గౌరవంతో నడుచుకోవాల్సిన అవసరముంది.

– వైష్ణవి, అలేఖ్య, రుహాన్సీ, పీజీ, పీహెచ్‌డీ విద్యార్థినులు, ఎస్వీ అగ్రికల్చరల్ కళాశాల



వారే ఆదర్శం

మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు మెండుగా ఉన్నాయి. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలుగా ఎందరో అతివలు తమ సత్తా చాటారు. వారే ఆదర్శంగా మేము సైతం ఉత్తమ భవిష్యత్‌కు లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. చదువుతో ఉన్నత భవితకు బాటలు వేసుకుంటున్నాం. తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆకాంక్షలను గౌరవిస్తూ, స్వతంత్ర భావాలతో ముందుకు సాగుతున్నాం. సమాజంలో మా ప్రత్యేకతను చాటుకునేందుకు నిరంతరం శ్రమిస్తున్నాం. ఈ మేరకు ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తున్నాం.

– మోక్షిత, రచన, శ్రావ్యాంజలి, దీక్షిత, ఇంజినీరింగ్ విద్యార్థినులు, మహిళా వర్సిటీ

మహిళలే మహరాణులు

పాకాల : సమాజంలో మహిళలే మహరాణులని, వారు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్వీ రమేష్‌కుమార్ కోరారు. శుక్రవారం స్థానిక కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు చిట్టికళావతి, రమణమ్మ, ఈశ్వరబాబు, ఆదిశేఖర్ రెడ్డి, మోహన్‌బెహరా, విష్ణుప్రియ, నాగమణి పాల్గొన్నారు.

ఈశ్వర్‌రెడ్డికి కన్నీటి వీడ్కోలు



నివాళులర్పిస్తున్న భూమన



పాడె మోస్తున్న చెవిరెడ్డి

తిరుపతి రూరల్ (రామచంద్రాపురం) : రామచంద్రాపురం మండలం నెన్నూరు పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ నేత ఈశ్వర్‌రెడ్డి శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పార్టీ చిత్తూరు, తిరుపతి జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి వెంటనే గ్రామానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన సతీమణి లక్ష్మి, కుమారుడు హర్షిత్ రెడ్డి పూలమాలవేసి అంజలి ఘటించారు.

ఆ విద్యాసంస్థలపై చర్యలకు డిమాండ్

తిరుపతి సిటీ : పదోతరగతి పరీక్షలు ప్రారంభం కాక ముందే అడ్మిషన్ల కోసం ప్రచారం సాగిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రంజిత్‌కుమార్, చిన్నా డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పరీక్ష రాస్తున్న విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులను సైతం వేధిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో నేతలు వేణు, రంజిత్, వంశీ, కృష్ణ వంశీ, సురేంద్ర, నాగేంద్ర పాల్గొన్నారు.

తక్కువ ధరకే ఔషధాలు

తిరుపతి అర్బన్ : తక్కువ ధరకే నాణ్యమైన జన్ ఔషధాలు అందించాలని ఔషధ నియంత్రణ పరిపాలన విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ ప్రసాద్, డీఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్ తెలిపారు. శుక్రవారం తిరుపతి రైల్వే స్టేషన్ వద్ద జన్ ఔషధి దివస్ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి లక్ష్మి, నేతలు భానుప్రకాష్‌రెడ్డి, సుగుణమ్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శిల్పారామం అభివృద్ధే లక్ష్యం

తిరుపతి రూరల్ : శిల్పారామం అభివృద్ధే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేస్తున్నామని రాష్ట్ర శిల్పారామం సీఈఓ స్వామినాయుడు తెలిపారు. శుక్రవారం తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. పచ్చదనం మరింతగా పెంచాలని సూచించారు. హస్తకళాకారులకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సందర్శకులను ఆకర్షించేందుకు బుద్ధుడి ప్రతిమతో కూడిన ఫౌంటెన్ నిర్మించాలని, ఎల్ఈడీ లైట్లు వేయించాలని కోరారు. శిల్పారామంలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని స్పష్టం చేశారు. ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకు క్యూ ఆర్ కోడ్ పోస్టర్లు అందరికీ అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో శిల్పారామం ఏఓ ఖాదర్ వల్లి, ఏఈలు రాధాకృష్ణ, యస్వంత్ పాల్గొన్నారు.

నిఘా పరిధిలోకి నగరం

తిరుపతి తుడా : కట్టుదిట్టమైన నిఘా పరిధిలోకి తిరుపతి నగరాన్ని తీసుకురావాలని, ఎక్కడ ఏం జరిగినా వెంటే తెలిసేలా సీసీ కెమరాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ మౌర్య ఆదేశించారు. శుక్రవారం ఈ మేరకు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో భాగంగా నగరంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్న ప్రాంతాలను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. నగరంలో ఎక్కడైనా రోడ్లపై చెత్త వేసినా,ఫుట్‌పాత్ లు ఆక్రమించినా, ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినా, నేరాలు జరిగినా తెలుసుకుని అరికట్టేందుకు వీలుంటుందని వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్ఈ శ్యామ్‌సుందర్, ఈఈ రవి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ పాల్గొన్నారు.

నగరంలో నేడు

- టీటీడీ పరిపాలన భవనం వెనుక మైదానంలో ఉదయం 9 నుంచి టీటీడీ ఉద్యోగులకు క్రీడా పోటీలు
- తిరుపతి కోర్టు ఆవరణలో ఉదయం 10 నుంచి జాతీయ లోక్ అదాలత్
- యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు మహిళలకు ఆటల పోటీలు
- ఏపీ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు జిల్లా పెన్షనర్స్ భవన్‌లో మహిళా దినోత్సవం
- కచ్చపి ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కామన్ పీజీ సెట్ రద్దుకు ధర్నా

తిరుపతి సిటీ : కామన్ పీజీ సెట్ రద్దు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు ఎస్వీయూలోని ఏపీ పీజీ సెట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు బండి చలపతి, అశోక్ కుమార్, పాలిత్యా శివశంకర్ నాయక్, చిన్నా, తిరుమలేష్, సుందర్‌రాజు, భార్గవ్ సాయి, ఉదయ్, ప్రవీణ్, వినోద్, రంజిత్, చంద్రనాయక్, ఓం రాజు పాల్గొన్నారు.

వైద్యసిబ్బందికి సన్మానం



వైద్యాధికారులను సత్కరిస్తున్న నేతలు

చంద్రగిరి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చంద్రగిరి ఏరియా ఆస్పత్రిలోని వైద్యాధికారులు, సిబ్బందిని శుక్రవారం ఘనంగా సన్మానించారు. మన సంస్కృతి సేవా ట్రస్ట్ చైర్మన్ కాయం హరినాథ్ రెడ్డి, సర్పంచ్ రూపారామ్మూర్తి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, బీజేపీ నేతలు సుబ్రమణ్యం యాదవ్, వెంకటముని, పురుషోత్తమ రెడ్డి, ఇందు శేఖర్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఆకాంక్షలు నెరవేరుస్తాం

తిరుపతి కల్చరల్ : ఆర్యవైశ్యుల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్ష, కార్యదర్శులు పామిడి సత్యనారాయణ, కె.మహేష్ స్పష్టం చేశారు. శుక్రవారం కొత్తవీధిలోని శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయం ఆవరణలో వారు మాట్లాడారు. పంగులూరి సీతమ్మ వీలునామా సాధన దిశగా శ్రమిస్తున్నట్లు వెల్లడించారు.

రుయా అభివృద్ధికి ధర్నా

తిరుపతి కల్చరల్ : రుయా ఆస్పత్రిని అభివృద్ధి చేసి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా మార్చాలని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు కాంగ్రెస్ నేతలతో కలిసి టీటీడీ పరిపాలన భవనం వద్ద ధర్నాకు దిగారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. నేతలు యార్లపల్లి గోపీగౌడ్, రవి, తేజోవతి, మునిశోభ, రావణ్, వెంకటేష్ గౌడ్ ,మణి, రాము, యుగంధర్ పాల్గొన్నారు.

'విలీన సభ' పోస్టర్ ఆవిష్కరణ

తిరుపతి కల్చరల్ : మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఒంగోలులో నిర్వహించనున్న ప్రగతిశీల మహిళా సంఘాల విలీన సభ పోస్టర్‌ను శుక్రవారం ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆవిష్కరించారు. పీఓడబ్ల్యూ జిల్లా కన్వీనర్ అరుణ మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా నేతలు ఆర్.అన్నపూర్ణ, సుజాత, గంగాదేవి, లక్ష్మి, కవిత పాల్గొన్నారు.

బ్యాంక్ ఉద్యోగుల ఆందోళన



ధర్నా చేస్తున్న బ్యాంక్ ఉద్యోగులు

తిరుపతి అర్బన్ : పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఉద్యోగులు శుక్రవారం బ్యాంక్ ఎదుట ఆందోళనకు దిగారు. బ్యాంకు ఉద్యోగు సంఘం నేతలు జయభాస్కర్,. దన్వంత్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈనెల 24,25 తేదీల్లో దేశ వ్యాప్తంగా బ్యాంక్ ఉద్యోగులు సమ్మెకు దిగుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు జనార్దన్, భాస్కర్, కేశవరెడ్డి, సుమలత, రేష్మ, నిర్మల, వెంకటలక్ష్మి, మహేష్, మఘ్నుష్ బాబు. నందకుమార్, పవన్ కుమార్, శంకర్ రావు ,లక్ష్మీపతి, నటరాజ్ పాల్గొన్నారు.